# పరిశిష్టం

ఊరికే హూనాటికూ ఏక-కోడిగ అదే కూత! మీసకట్టు కూడా రాని వయసులో ముక్కుపచ్చలారకముందే యింత-టన్నుల బరువైన అపవాదు ఈ అర్భకుడిమూపున కట్టబెట్టడంకన్నా ఒక చిన్నదాన్నే కట్టబెట్టడం సబబనుకొని పెద్దలు నలుగురూ నిశ్చయించుకొన్నారు. ఇంతకూ రామ రామ! ఉత్తపుణ్యాం! అయితేనేం? పెద్దలు తలుచుకొన్నది ఊరికే పోతుందా? 'శుభం' అని ఆ నాలుగుఅక్షింతలూజల్లి ఎవరిమానాన వాళ్ళుతప్పుకున్నారు. అంతా అలనాటిగాథ.

మధుఫర్కాలతో పాటు నాటికి నేడు ఆకథ పైకొచ్చింది. అయినవాళ్ళింటి ఐదురోజులపెళ్ళి. భూదేవంత అరుగు, ఆకాశమంత పందిర వున్నంతలోనే కానిచ్చి మహేంద్రవైభవంతో పరగణాపరగణా అంతటికీ కన్నులపండువుగా కానిస్తున్నారు. మన రాయుడు నాటికి ముందు మనవిచేసుకున్న చిన్నవాడు. దేవదుందుభులు మ్రోగుతున్నాయి. దేవరంభ బంధుమిత్ర పరివార సమేతంగా విచ్చేసి గజ్జెకట్టింది. నిత్యకల్యాణం ధణు తెగరకొడుతున్నది.

మన రాయుడు తన వయసువాళ్ళతో గోలీలాడుకోకుండా నట్టువరాళ్ళ విడిదిపడిముందు జీతంబత్తెం లేకుండా కాపువేశాడు. ఈ మామూలువింతని ఓకంట కనిపెట్టే పండు బుర్రలు ఆనాటి కింకా నూరా యనలేదు కాలయ్య ఆవాలకం ఇట్టే పోల్చుకున్నాడు. అయినా 'అబ్బే ఓపికపట్టు ఇది నడివయసుమీసాలకు తప్పనిఖర్మం' అన్నపాపాన పోతాడా?

పోతే ఆ హజారంలోంచి మొదటికే మోసంవచ్చి తనకే దేవిడీ మన్నా. తాతయ్య శతాధిక గ్రంథసాంగుడు. ప్రపంచంలో లెక్క తేలని వివరాలలో యితగాడి ఘనకార్యాలు ఒకపద్దు. దేశం యీకొస్తానుండి ఆ సరిహద్దువరకూ అంతా సర్వం అతనికరతలామలకం. తలనెరసినా తలపులు నిత్యపచ్చగా ఒకటే దూకుడు. చేతలకి ఓపిక లేకపోయినా ఇప్పుడు మాటల కేంకొదవ? తాతయ్య ప్రోక్తంగాని లాస్యం ఆగడ్డమీాద తల నెరసిన ఆ వయసునాటికే చెల్లనిసంగతి. పైపెచ్చు యీ విడిది చేసినవారా - ఇలవేల్పులు -వంశస్త్రీలు ఏనాడో ఇతనిముందు అచ్చంగా-ఒంటరిగా గజ్జెకట్టి, విడె మిచ్చి తరించినవాళ్ళు. నాయకసానికి వయస్సంటే మళ్లింది కాని, జ్ఞాపకశక్తి పోలేదు. అందుకే ఆ అయిదువరాలూ, ఈ నిత్యబాలపాపడూ ఎడనెడ ప్రపంచాన్ని దాని మానాన్న తిరగనిచ్చి అలనాటి ఆకుపచ్చని సంగతులు ఉమ్మడిగా నెమరువేస్తున్నారు.

ఇంతలోకే యీ చోద్యం ముసిలిముక్కలకు గుప్పున వాసనకొట్టింది. మనరాయుడు ఆ చుట్టుపక్కల తచ్చాడుతూ, తాతయ్య ఏమనిపోతాడో అని నక్కుతూ ఇలా-వెలితిపడి పడిపోయాడు. ఆవలించకుండానే పేగులు లెక్కపెట్టగల ఆహితాగ్ని మన బాలకుమారునిచేత పొరపాటునైనా 'మనమా - వద్దిక - నాదుమాట వినుమా' అని వల్లె వేయించుతాడా? సరసకు రమ్మన్నాడు. ముత్తయిదువ ఇట్టే పసికట్టే వల్లమాలిన సంబరపడ్డది. తాతయ్యదగ్గరకు అర్ఘ

కుడు అణిగిమణిగి అడుగులు కొలుచుకోవటంతప్ప మ రేం చేతకా దన్నట్లు వచ్చేశాడు.

తాతయ్య వూరుకుంటాడా? 'ఓరే, నాయనా! అలా దిగాలుపడటం ఈ పొలిమేరలకే సిగ్గుచేటు. అల్లసాని పెద్దన్న అన్నాడులే – ఆ సంగతి తరువాత విడమర్చి చెప్తాను – తలెత్తి–తిరుగు. మగరాయుడివయినందుకు మన్వంతలోనే లేని మీసంమీద చేయివేసి ఛాతీవిరుచుకొని తిరుగు. మనలో మనమాట – 'ఏ వయ్యారి అదృష్టం పండింది' అని వాకబు చేశాడు.

మనవాడు గాలిబుంగలా పొంగి అంతలోనే కొత్తమ తానికి యిమడలేక తెల్లముఖం వేశాడు. తాతయ్యకిది కొత్త కాదు 'అయితే అబ్బీ, తీరా ఆ చిన్నది – ఊఁ – అన్నది అంటే – నడుచుకొనేతీరు తెలుసా? ఎలా పలకరిస్తావో, ఎలా పులకరిస్తావో–ఎందుకేనా మంచిది, ముందే నేర్చుకో. మీ నాన్న వట్టి ఛాందసుడు. పిల్లవాళ్ళకి యీనాటినుండీ తర్ఫీదు యివ్వకపోతే ఏం బాగుపడతారు? చూడూ, యిదుగో ముందు 'యిలాగ' అని ప్రక్కనున్న పండుముత్తయిదువ బుగ్గ మీదచిటికవేసి ప్రథమపాఠాలు మొదలెట్టేసు. అంత ఆట వెలదీ ఆ చీకట్లో పన్నెండేండ్ల బాలాకుమారిఅయి, సొట్టపడిన బుగ్గలు మరీ సొట్టబడ్డాయి. ఆ బుగ్గలలోనే పేదరాశి పెద్దమ్మ కుంకం ఎండబోసింది. ఈ అబ్బురం పర్యవసానం మూషీకంటివాడి కెందుకు తెలియాలని మనవాడు లోపలికి తప్పుకున్నాడు.

లోపల అంతా పచ్చి – తీపి కల వయసువారి చిలుకలు. గతంరాత్రి మేళానికి అలసిపోయి మధ్యాహ్నం మేజు

వాణీకి ఆయత్తపడుతున్నారు. మరీ చింత-చావని కాలం. విద్య చూపెట్టి మెప్పుపొంది ఆపిమ్మట కుల - ఆనవాయితీ. ఒంటినిండా ఆభరణాలతో పాటు నిండు - నీళ్ళ-గళాసులు పెట్టుకొని తొణకకుండా పళ్ళెంమీద నిలబడి రకరకాలుగా వంగి నాట్యమాడడం నాటిమధ్యాహ్నపు కార్యక్రమం. మనవాడి కన్నుల కొక్క చిన్నది అంతపనిసీ ఎందుకేనా మంచిది వళ్ళు స్వాధీనంలో వుంచకపోతే ఎలా గని పునః - సాధకం చేస్తున్నాది. ఈ సాముగరిడీలు - హొయలు తదేకనిష్టతో చూసిచూసి మనవాడు అలా వుండిపోయాడు. వాడిచెవుల్లో క్రితంరాత్రి ఆ అమ్మాయి అభినయించిన 'ఫలానావారి చిన్నదిరా, అది నిన్నే కోరియున్నదిరా' అన్న జావళీ హోరు పెట్టి యీ సాధకం యావత్తూ తన మెప్పుకోసమే అనుకొన్నట్లు చేసింది. వెయ్యిమంది సరసులచేతులలో తానొక్కడూ చప్పట్లుకొట్టి అలసిపోయి అంతలో తేరుకొని కొత్తపెళ్లికూతురులాగ సిగ్గుపడి కుప్పకూలిపోయాడు.

నాయకసాని ఎప్పుడు ఉప్పు అందించిందో, నట్టువరాలు చడీచప్పుడూ లేకుండా అతగాడి చేయిపట్టుకొని లోపలికి లాక్కెళ్ళి గది బిడాయించింది. గజ్జెలూ ఆభరణాలు ఒలిచి సేదదీరడానికి కుశలప్రశ్నలు వేసింది, 'అబ్బాయీ! నీ పేరేంపేరు?' అంటూ. మనవాడి ఒళ్ళు చచ్చినంత పని అయింది. ఇంత అవమానమా?

నట్టువరాలు ఆమాత్రం గ్రహించకపోలేదు. 'ఏం అబ్బాయీ అన్నానని కోపమా? పోనీలే ఏమనిపిలవమన్నావ్?

తాతా అనేదా? మళ్ళా కోపమే! సరే' అని మనవాడిముంగు రులు దువ్వి లాలించింది. ఉబలాటమేగాని ఎలా మసులు కోవాలో తెలిసేవయసా? అందుకే నాటకం-అంతా ఏక పాత్రాభినయం. మనవాడు అక్కున చేరిన మచ్ఛిక-జీవిలా చెప్పినట్లు నడుచుకున్నాడు.

జవరాలు ఆ కుర్రాడిసరదాని చూసి ఆ చూరుకింద వున్నన్నాళ్ళూ వెంటతిరిగేందుకు అనుమతి మంజూరు చేసింది. మనవాడు కంటికి రెప్పఅయినాడు. వియ్యాలవారి మరియా దలు ఈవిడిదిలో ఏం లోపంలేకుండా చూచుకున్నాడు. జవరాలు తీరుబాటుచేసుకుని మేళానికి వెళ్ళేముందు మన వాడికురులు దువ్వి ముస్తాబుచేసి ముచ్చటపోయింది.

తాతయ్య యిదంతాచూసి కనీసం ఒకడినేనా తనంత వాడిని చేస్తున్నందుకు మహదానందపడ్డాడు. మేళంలో కుర్రాడిని తనప్రక్కనే కూర్చొపెట్టుకున్నాడు. అయినవాళ్లు యీ కూడనిపనికి అడ్డుచెప్పలేకపోయారు. అన్నిగుండెలు ఎవరికున్నాయి!

జవరాలు తన ఉబుసుపోకకు మనవాడిని మన్నిం చింది. కానీ, వాడితోనే లోకమా? పందిరిలో మతంవేసు కొన్న అడ్డమైనవాళ్ళముందూ 'మందారగంధ మిదే, మనో హరా పూసెదరా' అని అభినయం పట్టకతప్పుతుందా? ఈ కాలక్షేపం పసిగుండె ఎలా సహించుతుంది? అదిమిపట్టుకొన్న తాతయ్యను విదిలించుకొని దూకుడుగా లేచిపోయాడు. ఈ చేష్టకావలసినవాళ్ళు కనిపెట్టక పోలేదు.

కుర్రాడు అలా లేచి తిన్నగా మేళం విడిదిలోకే- జవరాలి తలగడతో ఫిర్యాదు చేసుకొన్నాడు. ఇంత నమ్మకద్రోహం వుంటుందా? తాతయ్య జవరాలికి ఏం నచ్చచెప్పేడో, ఆఖరినాటి రాత్రి పెద్దమనుష్యులందరి సమక్షంలోనూ జవరాలు మనవాడి ముందు మనస్ఫూర్తిగా అభినయం పట్టింది. వేలెడు కుర్రాడి ముందు యీ చోద్య మేమిటని నడివయస్సు మీసాలన్నీ ముక్కు మీద చెయ్యి వేసుకున్నాయి. జవరాలు అభినయం పూర్తి చేసి కట్నానికి పట్టుపట్టింది. మనవాడు కట్న మేమిచ్చుకుంటాడు?

ఇచ్చేదాకా అభినయం మాననని జవరాలు భీష్మించుకొంది. అదే పనిగా పావుగంట సేపు- ఒకటే అభినయం. మనవాడు నాటికి కొన్ని దశాబ్దాల అనుభవం వున్న వాడిలా ధీమాగా తాతయ్య అండ అవ్యక్తంగా చూచుకొని కూర్చున్నాడు. ఈ అబ్బురం విని కుర్రాడి నాన్న వచ్చి కూకలు వేసినంత నవ్వుకొన్నాడు. అభినయం పట్టించి కట్నం యిచ్చే దమ్ములు తనకు లేకపోయినా తన తండ్రి పరువు తన కొడుకు నిలబెట్టినందుకు కాక విధిలేక జవరాలికి కొడుకు చేతి మీదుగా కట్నం యిప్పించేడు.

తాతయ్య ఒకంతట సబబుగా కట్న మిప్పిస్తాడా! వాలు మొగ్గ వేసి కుర్రాడి మోచేతి మీదుగా కట్నాన్ని నోటితో అందుకో అని పేచీ పెట్టాడు. పరీక్షని జవరాలు యిట్టే నెగ్గి - కట్నాన్ని నోట కరచుకొంది.

ఇంతలోనే పూహూనాడూ ఏకమై నాటికి ఏమరోజులాయిపట్టించుకొని కుర్రాడిదినచర్యను కూపీతీసి కాలం చెడిపోయిందని ఆడిపోసుకున్నారు.

జవరాలు తనమానాన తను గజ్జెలు దులుపుకొని పోయింది. మనవాడి కళ్యాణంలో దానిలాస్యం చూసే భాగ్యం ఆవూరు నోచుకోలేదు. తాతయ్య యీలోపునే నాకెందు కీకుర్రజట్టీలుఅని వినడంతప్ప చూడడంమానేశాడు.

నాటికి నేడు, నడివీధిలో నిలవేసి 'బాగున్నారా!' ఈకథ మనవాడిని ప్రశ్నించింది.

మనవాడు బదులు - నడిచేడు.

అది వేరే కథ.

కథా నిలయం
4776
శ్రీకాకుళం